క్లుప్తంగా

రక్షణ వారోత్సవాలపై సమీక్ష


అధికారులకు సూచనలిస్తున్న జీఎం

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలో ఈ నెల 26నుంచి 31వరకు నిర్వహించే 54వ రక్షణ వారోత్సవాలపై మంగళవారం ఏరియాలోని జీఎం ఆఫీస్ ఆవరణలో కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏరియా జీఎం మనోహర్ హాజరై అధికారులకు రక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా ఎస్వోటు జీఎం రాజేశ్వర రెడ్డి, ఏఎస్వో రవీందర్, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, రామకృష్ణాపూర్ ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఎస్ కే గ్రూపు ఏజెంట్ విజయ్‌ప్రసాద్, ఏరియాలో వివిధ గనుల అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్ (పా) తండ్రి మృతికి సంతాపం


శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు

బెల్లంపల్లి: సింగరేణి డైరెక్టర్(పా) ఎస్.బలరాం తండ్రి హన్మంతు అకాల మృతికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు సంతాపం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని బలరాం స్వగ్రామానికి వెళ్లి హన్మంతు చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. డైరెక్టర్(పా), కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఏరియా ఆసుపత్రి పిట్ సెక్రెటరి డీ.ఆర్ శ్రీధర్, అసిస్టెంట్ సెక్రెటరి పుట్ట శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బిరుదు పోశం పాల్గొన్నారు.

బెల్లంపల్లిలో జీఎం ఆకస్మిక పర్యటన


క్లబ్‌ను పరిశీలిస్తున్న జీఎం మనోహర్

బెల్లంపల్లి: మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ మంగళవారం బెల్లంపల్లిలో ఆకస్మిక పర్యటన చేశారు. బెల్లంపల్లిలో ఉన్న బుధా గెస్ట్‌హౌస్, ఎల్లెందు క్లబ్‌కు వెళ్లి పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో తిరిగి ప్రత్యక్షంగా వీక్షించారు. శిథిలావస్థకు చేరిన భవనాలను చూసిన జీఎం అందుకుగల కారణాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి మ్యాగజిన్ వద్దకు వెళ్లారు. పరిస్థితులను పరిశీలించారు. జీఎం వెంట ఎస్‌ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఎస్ఓ రవి, ఎస్అండ్‌పీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

రామకృష్ణాపూర్: మందమర్రి మండలం బొక్కలగుట్టలోని నాగదేవతా ఆలయం 5వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో ఆవిష్కరణ

భీమారం: భీమారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని సరోత్తంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'అందుబాటులో ఉంటా'

జన్నారం: ఖానాపూర్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అందుబాటులో ఉండి సేవ చేస్తానని మాజీ ఎంపీ, బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి రమేశ్ రాథోడ్ అన్నారు. సోమవారం సాయంత్రం పొనకల్, కవ్వాల్, ఇందన్‌పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పలు కాలనీల్లో పర్యటించారు. ప్రధానీ నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ప్రతి గ్రామంలో అభివృద్ధి జరిపిస్తానని హామీ ఇచ్చారు. మద్దతు ప్రకటించి, బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా యువకులు జై భారత్, జై భారత్ మాత అని నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సీపతి లింగగౌడ్, కొంతం శంకరయ్య, శివాజీ యువసేనా నాయకులు రాకేశ్, కళ్యాణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

దసరా..సంబురం


గుడిపేట పోలీస్ బెటాలియన్‌లో ఆయుధ పూజలో కమాండెంట్ జమీల్‌బాషా


చెన్నూర్ పోలీసుస్టేషన్‌లో ఆయుధపూజ


మంచిర్యాలక్రైం: ఆయుధాలకు పూజ


కోటపల్లి: జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న గ్రామస్తులు


దహనమవుతున్న సప్త వ్యసనాల దిష్టిబొమ్మ


దండేపల్లి: జమ్మిపూజకు వెళ్తున్న గ్రామస్తులు


జన్నాపూర్‌లో జమ్మివృక్షం వద్ద పూజలు


మందమర్రిరూరల్: రావణదహన కార్యక్రమానికి హాజరైన ప్రజలు


చెన్నూర్: శమీపూజలో మున్సిపల్ చైర్‌పర్సన్


జన్నారం: జమ్మిచెట్టుకు పూజలు


జైపూర్: అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజ


లక్సెట్టిపేట: దేవుని షావతో ఊరేగింపు


నస్పూర్: జమ్మిచెట్టుకు పూజలు


తాండూర్: జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా విజయదశమి పర్వదినోత్సవ సంబురాలు సోమవారం అంబరాన్నంటాయి. దసరాను పురస్కరించుకుని రావణాసుర దహనం, జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మీ(బంగారం) ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకుని అలాయ్ బలాయ్ చేసుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రైతులు, వాహన యజమానులు వ్యవసాయ పనిముట్లు, ఎడ్లబండ్లు, వాహనాలను శుభ్రంగా కడిగి ప్రత్యేక పూజలు చేశారు. పోలీస్‌స్టేషన్లలో ఆయుధ పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పలుచోట్ల బందోబస్తు నిర్వహించారు.

- బెల్లంపల్లిలో దాదాపు 10వేల మందికి పైగా ప్రజలు హాజరై రావణాసుర దహనాన్ని వీక్షించారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై జనసమూహం మధ్య రావణాసురుడి బొమ్మకు బాణంవేసి నిప్పంటించారు. బాలికలు, చిన్నారులు చేసిన శాస్త్రీయ నృత్యప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ సుదర్శన్, హిందు


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సుమన్

ఉత్సవ సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

- గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో ఆయుధ కారాగారంలో ఉన్న ఆయుధాలతో పాటు పోలీస్ వాహనాలకు కమాండెంట్ జమీల్‌భాషా ఆధ్వర్యంలో పూజలు చేశారు. శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేసి శమీ ఆకులతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో బెటాలియన్ అధికారులు, ఆర్ఐలు, బెటాలియన్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.
- లక్సెట్టిపేటలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ జమ్మి ఇచ్చి చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.
- మందమర్రిలోని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సప్త వ్యసనాల దిష్టిబొమ్మ దహన కార్యక్రమం ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ హాజరయ్యారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి నేతృత్వంలో ఎన్నికల నిర్వహణ కోసం వచ్చిన సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ బందోబస్తులో పాల్గొన్నారు.
- చెన్నూర్‌లో గోదావరమ్మ ఆలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా ఆధ్వర్యంలో శమీపూజ నిర్వహించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తుల సమ్మయ్య, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.
- శ్రీరాంపూర్‌లోని ఆర్కే 6 గని మైసమ్మ ఆలయం వద్ద జీఎం సంజీవరెడ్డి దంపతులు జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. ఎస్సార్పీ 1, ఎస్సార్పీ 3, 3ఏ , ఆర్కేన్యూటెక్ గనిపై దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.


భీమారంలో జమ్మిచెట్టు వద్ద పూజలు


మందమర్రిరూరల్: బందోబస్తులో పాల్గొన్న సీఐతో ప్రత్యేక బెటాలియన్


బెల్లంపల్లి: దహనమవుతున్న రావణుడి బొమ్మ


ఆస్నాదలో జమ్మిచెట్టు వద్ద పూజలు


ఆర్కే 6 గనిపై పూజల్లో పాల్గొన్న జీఎం సంజీవరెడ్డి దంపతులు


ఉత్సవ మూర్తులతో అర్చకులు

జిల్లా కేంద్రంలో...

మంచిర్యాలఅర్బన్: విజయదశమి పర్వదినోత్సవ సందర్భంగా పట్టణంలో సంబురాలు అంబరాన్నంటాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆనవాయితీ ప్రకారం విశ్వనాథ ఆలయం నుంచి ఉత్సవ దేవతామూర్తులతో గోదావరి రోడ్‌లోని గౌతమేశ్వర ఆలయం వరకు రథోత్సవం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని శమ్మి(జంబి) వృక్షానికి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా పూజలు నిర్వహించారు.ఎ కార్యక్రమంలో ఎమ్మెల్యే దివాకర్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు. స్థానిక రాంనగర్‌లో రావణా దహనం నిర్వహించారు.


శమీపూజలో ఎమ్మెల్యే దివాకర్‌రావు

పూజల అనంతరం జమ్మి పెట్టుకుంటూ అలాయ్‌బలాయ్ తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.






ఆర్కేపీలో శమీ పూజలో భక్తులు


ముల్కల్లలో దుర్గాదేవి శోభాయాత్ర


దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు


చెన్నూర్: కోటబొగుడ దుర్గామాత శోభాయాత్ర

వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర

బెల్లంపల్లిరూరల్/తాండూర్/చెన్నూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్)/మందమర్రిరూరల్: జిల్లా వ్యాప్తంగా పలు మండల కేంద్రాల్లో దుర్గా నవరాత్రుల ముగింపు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజాభజంత్రీలతో యువతీయువకులు నృత్యాల మధ్య కోలాటాలు ఆడుతూ దుర్గాదేవిని ఘనంగా ఊరేగించారు. అనంతరం దుర్గామాత విగ్రహాన్ని సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.


తాండూర్ మండలం మాదారం టౌన్‌షిప్‌లో...


నస్పూర్: నాగార్జునా కాలనీలో...


చంద్రవెల్లిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు


చెన్నూర్: వినూత్న రీతిలో అమ్మవారి శోభాయాత్ర


కవ్వాల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ వేడుకలు

జన్నారం/చెన్నూర్‌రూరల్: సద్దుల బతుకమ్మ వేడుకలు పలుచోట్ల సోమవారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మలతో ఆడి బతుకమ్మలను సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. గ్రామాల్లో సందడి నెలకొంది.